# ఆడజన్మ

— శివం

ఇంకా రాని దిన పత్రిక కోసం ఎదురుచూస్తూ, సిగరెట్ తాగుతూ మా వరండాలో కుర్చీ వేసుకుని కూర్చున్నాను. మూడు రోజుల తర్వాత వచ్చిన ఇంటి పంపు దగ్గర మా అమ్మాయి నిలబడి బిందెలతో నీళ్ళు పట్టుకుంటూ వుంది. పంపులోంచి నీటిధార బహు సన్నగా పడుతూంటే మా అమ్మాయి విసుక్కుని లోపలికెళ్ళింది, మరో పని చూసుకోడానికి. నేను కాలక్షేపానికి ఎదురింటి డాబా మెట్ల మీద కన్పించే దృశ్యాన్ని చూస్తున్నాను.

ఇంతలో మా ఇంటి గేటు ముందు విద్యుల్లతలాగా ఒక మెరుపు మెరిసింది, నా కళ్ళు జిగేల్‌మనేట్లు. చామనఛాయ అయినా అందమైన మొహం. తీరైన ముక్కూ, వయస్సుకి తగ్గ ఎత్తుపల్లాలు, మొహాన పావలాకాసంత బొట్టు. అమాయకంగా చేప పిల్లలాగ కదిలే నల్లటి కళ్ళూ, ఆ కళ్ళ వెనక ఏదో విషాదచ్ఛాయ, లీలగా! మొత్తానికి ఎంతో ఆకర్షించే పాతికేళ్ళ వయస్సున్న రూపసే!

నీళ్ళు సన్నగా పడుతూన్న పంపు వైపే చూస్తూ, "ఏమండీ! ఓ బిందెడు నీళ్ళు పట్టనిస్తారా? బయట వున్న వీథి పంపు దగ్గర చాలా పెద్ద లైను వుండి, దొరికేట్లు లేదండీ!" అర్థింపుగా! ఆమె చేతిలో చిన్న బిందె వుండడం అప్పటికి గమనించేను.

'ఓ, యస్...' అని అందామని అనుకుంటూ వుండగానే నా వెనక వున్న కిటికీలోంచి విన్పించిన అరికిడిని బట్టి, మా శ్రీమతి సోఫాని సర్దుతూ, అక్కడ నుంచే విన్నా, ఆ వచ్చిన ఆవిడను గమనిస్తూ వుండివుంటుందని గ్రహించేసి, "చూడండీ! పంపులు రాక రాక యివ్వేళనే వచ్చేయి. మేమింకా నాలుగు బిందెలు కూడా పట్టుకున్నట్లు లేదు. మీరు ఇంకో అరగంట ఆగి వస్తే, మీకు కావలసినన్ని పట్టుకోవచ్చు" అన్నాను అయిష్టంగానే. ఆ వచ్చినావిడ మొహం క్షణంలో చిన్నబోయినట్టయి, అంతలోనే తేరుకుని, "థాంక్స్! అలాగే ఓ అర గంట తర్వాత—" అని అంటూండగానే మా అమ్మాయి శారద లోపల్నుంచి వచ్చి, "ఓ! మీరేనా! రండి, రండి! ఓ బిందెకేమిటి... వచ్చి పట్టుకోండి. మేం తర్వాత పట్టుకుంటాంలెండి" అంటూ మా అమ్మాయి సగంపైగా నిండిన తన బిందెను తియ్యడమేమిటి, ఆ వచ్చినావిడ హంసలా గేటులోంచి లోపలికి వచ్చి తన బిందెను పంపు కింద పెట్టడమేమిటి జరిగిపోయేయి.

"ఈవిడ కవితగారు నాన్నా! మన సందు చివర శివలీలగారి ఇంట్లోని పక్క వాటాలోకి ఈ మధ్యనే - నెల క్రితం వచ్చేరు. బి.ఎ. వరకు చదివేరుట. ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేస్తూ, ఊరికే కూర్చోడమెందుకని సాయంత్రం చిన్న పిల్లలకి ప్రైవేట్లు చెబుతున్నారు - వాళ్ళ ఇంట్లోనే. మన రవి, లలితలు లెక్కల్లో అత్తెసరు మార్కులు తెచ్చుకుంటున్నారని, ట్యూషన్ చెప్పించుకోమంది అమ్మ కూడా. వీళ్ళు సాయంత్రం ఈవిడ వద్దనే లెక్కలు చెప్పించుకుంటున్నారు" అని పరిచయం చేసింది.

ఆవిడ వినయంగా చేసిన నమస్కారాన్ని హుందాగా అందుకుని, "బాగా చెప్పండి. చిన్నప్పుడు నాకు కూడా లెక్కల్లో సున్నాలే వచ్చేవి. నలభై ఆరులో ఇరవయి తొమ్మిది తీసివెయ్యడం ఎలాగో నాలుగు రోజులకి కూడా నా బుర్రలోకి ఎక్కించలేక, జుట్టు పీక్కుని గోడకేసి తలబాదేసుకుని "నాయనా! నువ్వు హాయిగా కూడికలు నేర్చుకో. తీసివేతలు తర్వాత లెక్కల్లో నేర్చుకో" అని తప్పించుకుని బతికిపోయేడు అన్నాను. కవిత అనే ఆ సుందరి కిలకిలా నవ్వేసింది, ఇంద్రసభలో అప్సరస నృత్యాన్ని తలపుకొచ్చేట్లు. ఆ తర్వాత అన్నది కదా — 'మీ పిల్లలు అంత చేటుగా లేరులెండి. చెప్పగానే గ్రహించేస్తున్నారు' అని అప్పుడే నిండిన బిందెను చంకకు






చిన్న సూట్ కేసులో తన బట్టలు నాలుగు పెట్టుకుని, ఎటో వెళ్ళి పోయింది. ఆ తల్లి తండ్రులు నాలుగు రోజులు బాధపడి వూరుకున్నారు. ఆమె అక్కడ నుంచి బహుశా ఇక్కడ కొచ్చి బ్రతుకు తెరువు చూసుకున్నట్టుంది

నేను నిట్టూర్చి 'ఎంత దారుణపు మనుషులున్నారీ ప్రపంచంలో ఇంకా' అన్నాను. అవును మూర్ఖులు కూడాను. ఆడమనిషి పుట్టడమో, మగ మనిషి పుట్టడమో, మగ వాడి వీర్యంలోని క్రోమోజోముల మీద ఆధారపడి వుంటుందని తెలియక, తప్పంతా ఆడదానిదే అని నిందించే అజ్ఞానులు, మూర్ఖులు లక్షల మంది. అటువంటి అజ్ఞానులున్నంత వరకూ ఈ ఘోరాలు, నేరాలు ఇట్లాగే సాగుతుంటాయి.' అంటూ లేచి లోపలికెళ్ళి, మరికాస్సేపటికి బ్రీఫ్ కేసుతో, వెళ్ళిపోతూ టా! టా! చెప్పేశాడు మా బావ. నా గుండె బాధతో బరువెక్కి పోయింది. మనస్సులో ఇంత విషాదాన్ని దాచుకున్న కవితను తల్చుకుంటే జాలితో నా మనస్సు ద్రవించి పోయింది.

మర్నాడు వుదయం వీధిలో ఏవో కేకలు, పరుగులు కుక్కపిల్ల అరుపులు విన్పించి వరండాలోకి వచ్చ చూసేను. కృష్ణమూర్తి కొడుకు రఘు లూసీని తరిమి తరిమి పట్టు కొచ్చి వాళ్ళ గేటుకికట్టేసి ఇంట్లోకి వెళ్ళాడు.




కవిత హడావుడిగా మా గేటు వద్దకి వచ్చి బయటే నిలబడి "అంకుల్ వాళ్ళు లూసీని చంపేసేట్టున్నారు అంకుల్, గోనె సంచీలో దాన్ని తీసుకుని పోయి ఎక్కడో దూరంగా రైలుకట్ట అవతల వదిలేస్తారుట! నిష్కారణంగా అది ఆకలికి చచ్చిపోతుంది. ఆ పని చేస్తే అట్లా చావక పోయినా, పెద్ద కుక్కలు దాన్ని బతకనివ్వవు. చిన్న పిల్లలు రాళ్ళేసి కొట్టినా కొడతారు" అన్నది దీనాతి దీనంగా.

'అయితే మనం ఏం చెయ్యగలం. ఇక్కడ అంతా దానిపైన కక్ష కట్టేరు. ఎవ్వరూ దాన్ని పెంచుకోడానికి ముందుకు రావడం లేదు. దాన్ని పిచ్చిదని, మొండిదని బ్రాండ్ వేసేక' అన్నాను.

"మీరు రఘూతో చెప్పి నాకు ఇప్పించండి నేను పెంచుకుంటాను ప్రేమతో, ఎవ్వరినీ ఏమీ అనకుండా దాన్ని ఇంట్లోనే కట్టేస్తాను. దాని పూచీ నాది" అన్నది ప్రాధేయపడుతూ.

రఘూని పిల్చి చెప్పేను. నల్లకుక్క పిల్లను, కవితగారికి ఇచ్చెయ్యమని, ఆవిడ జాగ్రత్తగా ఎవరి జోలికి వెళ్ళకుండా చూసుకుంటుందనీ,

"దానికి పిచ్చి పట్టింది అంకుల్. చిన్న పిల్లల్ని తరిమి తరిమి కరుస్తోంది" అన్నాడు.

"అవేం జరగకుండా ఆవిడ చూస్తుంది లేరా! ఆవిడ కిచ్చెయ్యి" అని గట్టిగా చెబితే,

"సరే మీ ఇష్టం" అని దాని కట్టు విప్పి, దాన్ని కవిత చేతిలో పెట్టి, ఏ మరుగా కోపంతో తన ఇంట్లోకి తానువెళ్ళి పోయేడు రఘు.

కవిత నల్ల కుక్క పిల్లను ప్రేమతో గుండెలకు హత్తుకుని, దాని తలమీద గబ గబ రెండు సార్లు ముద్దు పెట్టుకుని, ఆప్యాయంగా దాని తలను, నడుమునునిమురుతూ "బి.ఎ. గుడ్ గరల్" అని చెమ్మగిల్లిన నేత్రాల్తో నా వైపు చూస్తూ, 'థాంక్యూ అంకుల్! థాంక్యూ సోమచ్' అని మళ్ళీ కుక్క పిల్లను తలపైన ముద్దెట్టుకుంటూండగా, ఆమె కండ్ల నుంచి రెండు నీటి బొట్లు జారి కుక్క పిల్ల నెత్తిపైన పడగా అది ఆశ్చర్యంతో తలెత్తి చూస్తోండగా, దాన్ని దగ్గరగా హత్తుకుని "పదు ఇంటికి పోదాం" అంటూ, గాలిలో తేలి పోతూన్నట్టు ఆనందంగా వెళ్ళి పోయింది కవిత...!

కుక్కపిల్లతో వెళ్ళిపోతున్న కవిత కళ్ళలోని ఆనందం, పోయిన బిడ్డను తిరిగి పొందినంత ఆనందం లాగా కన్పించగా, నా శరీరం ఒక్కసారిగా గగుర్పొడిచింది.